క్లుప్తంగా

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులకు సన్మానం



సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తాంసి: సైనికుల నియామకాల్లో భాగంగా కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులు శ్రీకాంత్, ధనుష్, తేజస్, రాకేశ్‌లను బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. దేశసేవ చేసేందుకు అగ్నిపథ్‌కు ఎంపికైన మండలంలోని గ్రామాలకు చెందిన యువకులను పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి అభినందించారు. మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నర్సారెడ్డి, ప్రకాశ్, విలాస్ తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ డైరీలో పొందుపర్చిన జీవోలు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌రావు, సత్యనారాయణ, రవీందర్, రఘురాం, శ్రీకాంత్, కిరణ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి



మాట్లాడుతున్న జంగు బాబు

ఇచ్చోడ: బోథ్ నియోజకవర్గ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి జంగు బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో బోథ్ నియోజకవర్గాన్ని ఏ రంగంలో అభివృద్ధి చేశారో రాష్ట్రమంత్రి హరీశ్‌రావు చెప్పాలన్నారు. గిరిజన కుటుంబాలకు ఇప్పటివరకు డబుల్ బెడ్రూంలు, పోడు భూములకు పట్టాలివ్వలేదన్నారు. 2021లో ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసినా ఇప్పటివరకు సబ్సిడీ అందించలేదన్నారు. బోథ్ తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరినా పట్టించుకోలేదన్నారు. సమావేశంలో బోథ్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ అంజలి, నాయకురాలు గంగామణి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేయాలి



అంబేడ్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఇటీవల యూత్ కాంగ్రెస్ నాయకుడు పవన్‌పై దాడి చేసిన బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ డిమాండ్ చేశారు. ఈ దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం అంబేడ్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. పార్టీ నాయకులు లాజర్, ఖయ్యూమ్, సలీం, ఇమ్రాన్, జైవంత్, రాధ, రవి, షేక్ అహ్మద్, శ్యామ్, నరేశ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాల అమలు కోసం ఉద్యమం

ఆదిలాబాద్‌అర్బన్: వికలాంగుల చట్టాలు, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా నాయకుడు బండి దత్తాత్రి అన్నారు. ఎన్‌పీఆర్డీ ఏర్పడి పదమూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ వారోత్సవాలు ఈనెల 21 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వారోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్స్, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ చేపట్టామని తెలిపారు. 28న హైదరాబాద్‌లో ముగింపు ఉంటుందని, విద్య, ఉపాధిపై సెమినార్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

అటెండెన్స్ కష్టాలు

- పంచాయతీ కార్యదర్శులపై పెరుగుతున్న ఒత్తిడి
- కాస్త అలస్యమైనా అధికారుల మండిపాటు
- ఏజెన్సీలో పనిచేయని డీఎస్ఆర్ యాప్

నార్నూర్: గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అటెండన్స్ ప్రక్రియ కలవరపెడుతోంది. రోజు ఉదయం 7:30 గంటలకు విధుల్లో ఉండాలని గంటకోసారి అటెండన్స్ పంపాలని, శానిటేషన్ ఫొటోలు డీఎస్ఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పెట్టిన రూల్స్ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అప్‌లోడ్ కాస్త అలస్యమైన వందశాతం అటెండన్స్ ఎందుకు పూర్తి కాలేదని ఎంపీవోలపై జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుంచి ఫోన్ చేస్తూ మండిపడుతున్నారని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా అటెండెన్స్‌పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తమను ఉన్నతాధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పనులతో పాటు మండల



గంగాపూర్ వద్ద డీఎస్ఆర్ యాప్ కనెక్ట్ కాకపోవడంతో అటెండెన్స్ కోసం ప్రయత్నిస్తున్న కార్యదర్శి

కేంద్రాల్లో మీటింగ్‌లకు హాజరవుతూ కార్యదర్శులు బిజీగా ఉంటున్నారు. ఉదయం 7:30 గంటలకే అటెండెన్స్, శానిటేషన్ ఫొటోలు అప్‌లోడ్ చేయాలనే నిర్ణయం సరికాదని అంటున్నారు. అప్‌లోడ్‌కు రోజు 10 గంటల వరకైనా సమయం ఇవ్వాలని పేర్కొంటున్నారు. పని భారం పెరిగి ఇప్పటికే కొందరు ఉద్యోగాలు మానేసినా ఉన్నతాధికారుల తీరు మారడం లేదని మండిపడుతున్నారు. రోజు 12 గంటలు విధులు నిర్వహిస్తున్న వేధింపులు ఆగడం లేదని చెబుతున్నారు. అధికారులు తమ తీరు మార్చుకోకపోతే ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఏ శాఖలో ఇంత పని ఒత్తడి లేదని అంటున్నారు. ఈ విషయమై ఎంపీవో స్వప్నశీలకు వివరణ కోరగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాల్సిందే. ఏజెన్సీలో కొన్ని గ్రామ పంచాయతీల్లో నెట్‌వర్క్ సమస్య ఉంది. సమస్యలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు మా దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్

తాంసి: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తానని హస్నాపూర్ బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ పేర్కొన్నారు. మండలంలోని కొత్త హస్నాపూర్ గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న హనుమాన్ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సర్పంచ్ నర్సింగ్, బీఆర్‌ఎస్ అధికారి ప్రతినిధి మొట్టె కిరణ్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, చందర్ రెడ్డి, గ్రామస్తులు విజయ్, గంగన్న తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహ తల్లి అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మృతిచెందారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ సదానంద్, నాయకులు మహేందర్, అశోక్, నారాయణ తదితరులు ఉన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

తలమడుగు: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ అన్నారు. మండలంలోని కొత్తూర్ గ్రామంలో పార్టీల కార్యకర్తలు, 57 మంది, ముగ్గురు వార్డు మెంబర్లు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో వివిధ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు కిరణ్‌కుమార్, వెంకటేశ్, అబ్దులా, చంటి, శ్రీనివాస్‌రెడ్డి, పల్లవి, సునీతరెడ్డి, ప్రకాశ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

బోథ్: రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ నివాసంలో మంగళవారం కలిశారు. మార్కండేయ ఆలయ నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి లేఖ రాశారు. కాగా రూ.20 లక్షల నిధులను పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సర్పంచ్ సురేందర్, సంఘం అధ్యక్షులు చంద్ర మోహన్, మేరుగు భోజన్న, కిరణ్, పోశెట్టి, అనిల్ ఉన్నారు.

సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నార్నూర్: లంబాడీ గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని దుర్గానగర్‌లోని జగదాంబదేవి ఆలయంలో మంగళవారం సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. భోగ్‌బండారోతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామస్తులు దత్త రాథోడ్, అనిల్ నాయక్, సికేందర్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో సేవాలాల్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ తుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల



బోథ్ మండలం సోన్‌లో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బలరాంజాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడె గజేందర్ పాల్గొన్నారు. సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలని వారు పేర్కొన్నారు. పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే'

- డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

ఎదులాపురం: వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవ్‌రెడ్డితో కలిసి హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సంతోశ్, పట్టణ అధ్యక్షుడు నగేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కా ర్యదర్శి శివాజీ, ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు సంజయ్ దుబే, పట్టణ ఉపాధ్యక్షుడు సమీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి షాదిక్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. హాథ్ సే హాథ్



మాట్లాతున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

జోడో అభియాన్‌లో భాగంగా మంగళవారం గిన్నేరా, తోయగూడ, బోప్పాపూర్ పలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావ్ తదితరులు ఉన్నారు.

బోథ్: కనుగుట్ట గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని కాంగ్రెస్ నియోజవర్గ నాయకుడు ఆడె గజేందర్ ప్రారంభించారు. మండల కన్వీనర్ మహేందర్, ప్రధాన కార్యదర్శి రాజు రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాపురెడ్డి, కిసాన్ సెల్ నాయకులు బొడ్డు గంగారెడ్డి, భోజన్న, శేఖర్, రవి, అనిల్, విక్రమ్ రెడ్డి, సుకేష్ తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువరైతు మృతి

ఉట్నూర్‌రూరల్: పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువరైతు మృతిచెందాడు. ఉట్నూర్ ఎస్సై బి.సుమన్ కథనం ప్రకారం .. మండలంలోని శ్యాంనాయక్‌తాండ పంచాయతీ పరిధిలోని హీరాపూర్‌కు చెందిన జాదవ్ సారాజీ (34) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయంతోపాటు కుటుంబాన్ని పోషించుకునేందుకు చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెందాడు. సోమవారం చేనులో పురుగుల మందు తాగి పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు ఆదిలాబాద్ రిమ్స్‌కు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య అర్చన, ముగ్గురు సంతానం ఉన్నారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాతృభాష పరిరక్షణకు పాటుపడాలి

ఆదిలాబాద్‌టౌన్/ఉట్నూర్‌రూరల్: మాతృభాష పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జాకిర్ హుస్సేన్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బహుభాషల సమ్మేళనమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఇతర భాషలు నేర్చుకుంటూ తమ మాతృభాషను పరిరక్షించాలని సూచించారు. లెక్చరర్లు సంతోష్‌కుమార్, ప్రతాప్‌సింగ్, శ్రీనివాస్, రమేశ్, విజయ్‌కుమార్, నర్సింగ్‌రావు, దయాకర్, తిరుపతి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ స్వామి, అధ్యాపకులు సంగీత, శ్రావణ, శ్రీదేవి, రవీందర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి



వడ్డాడిలో పనులు పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్

సాక్షి స్పందన

తాంసి: గ్రామాల్లో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని డీపీవో శ్రీనివాస్ సూచించారు. మంగళవారం 'అస్తవ్యస్తంగా పారిశుధ్యం' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మండలంలోని వడ్డాడి, బండల్‌నాగాపూర్, కప్పర్ల గ్రామాల్లో పంచాయతీ అధికారులతో కలిసి పారిశుధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో డ్రెయినేజీలు శుభ్రం చేయడంతో, క్లోరినేషన్ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీవో సుధీర్‌రెడ్డి, సర్పంచులు సదానంద్, వెంకన్న, శ్రీనివాస్, కార్యదర్శులు నరేశ్, అజయ్, హమీద్ ఉన్నారు.

హీరాసుక్కా జయంతిని విజయవంతం చేయాలి

జైనథ్: జిల్లాకేంద్రంలోని రామ్‌లీలా మైదానంలో ఈనెల 28న నిర్వహించే ఆదిగురువు హీరాసుక్కా జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పర్ధాన్ సమాజ్ మండల అధ్యక్షుడు గంగప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని బాలాపూర్, ఆకుర్ల, సావాపూర్, లేకర్‌వాడ, పెండల్‌వాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జయంతి కరపత్రాలను విడుదల చేశారు. రాకేశ్, విఠల్, సునీల్, దిలీప్, శ్రీనివాస్ ఉన్నారు.

అందుబాటులోకి 'పంచతత్వ' పార్కు

- ప్రారంభించిన ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పట్టణంలోని గాంధీపార్కులో ఏర్పాటు చేసిన పంచతత్వ ఆక్యుప్రెషర్ పార్కు అందుబాటులోకి వచ్చింది. మున్సిపల్ ఆధ్వర్యంలో రూ.7లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఈ పార్కును మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఎమ్మెల్యే జోగు రామన్న ప్రారంభించారు. అనంతరం చైర్మన్, కాలనీవాసులతో కలిసి దానిపై కొద్దిసేపు వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడేలా ఈ పార్కును రాష్ట్రంలోనే రెండో పార్కుగా ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ.56లక్షల వ్యయంతో గాంధీ పార్కుకు ప్రహరీ నిర్మించడంతోపాటు లైటింగ్, ఓపెన్ జిమ్, వాటర్ ఫౌంటేషన్ సుందరీకరణ పనులు చేపట్టామని వెల్లడించారు. మరో రూ.2 కోట్ల వ్యయంతో వాకర్లకు అనుగుణంగా ట్రాక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఈ తిరుపతి, కౌన్సిలర్లు బండారి సతీశ్, వెనుగంటి ప్రకాశ్, సంద నర్సింగ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌అర్బన్: ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేయకుండా అభివృద్ధిపై సలహాలు ఇస్తే స్వీక



వాకింగ్ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

రించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గతంలో కనీస వసతులు లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. ముందుగా షాద్‌నగర్ కాలనీలో రూ.15 లక్షలతో నిర్మించనున్న రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం పిట్టలవాడలో రూ.15 లక్షలతో చేపట్టే రోడ్డు, డ్రెయినేజీ పనులు ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కౌన్సిలర్లు అర్చన రాంకుమార్, సంగీత ధమ్మపాల్, బండారి సతీశ్, అశోక్ స్వామి, సంద నర్సింగ్, రాజు, నాయకులు స్వరూపరాణి, దాసరి రమేశ్, సంజీవ్‌గౌడ్, యోగేశ్, శ్రీనివాస్, నరేశ్‌గౌడ్, దత్తు, సతీశ్, గంగారం, శంకర్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

ఇచ్చోడ: బీజేపీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వేబోర్డు సభ్యుడు, బీజేపీ నాయకుడు జీవీ. రమణ అన్నారు. మండలంలోని శక్తి కేంద్రం గుండాలలో మంగళవారం నిర్వహించిన ప్రజాగోస -బీజేపీ కార్నర్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు, అర్హులకు పింఛన్లు, రుణమాఫీ తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేయకుండా జాప్యం చేస్తోందన్నారు. టీఆర్‌ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ముస్లె అశోక్, బూత్ అధ్యక్షుడు సిరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జాదవ్ రాము పాల్గొన్నారు.

నేరడిగొండ: రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొట్టగొట్టేందుకు ప్రయత్నం చేస్తోందని బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి అయ్యనగారి భూమయ్య అన్నారు. శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో భాగంగా రోల్‌మామడ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానన్న సీఎం కేసీఆర్ ఇప్పటివరకు



గుండాలలో మాట్లాడుతున్న రమణ

దాని ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. గ్రామాల్లో కేంద్ర పథకాల గురించి ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడు గంగారం దేవరావు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి సోలంకి ప్రశాంత్ మండల ఇన్‌చార్జి మాధవరావు ఆమ్టే, మండల అధ్యక్షుడు సోసయ్య హీరాసింగ్, జిల్లా కార్యదర్శి జాదవ్ పరుశురాం పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని పల్లి, భరంపూర్ గ్రామాల్లో ప్రజా గోస-బీజేపీ భరోసా నిర్వహించారు. ఇందులో రిటైర్డ్ టీచర్ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు నల్ల రత్నాకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు స్వామి, కిరణ్, దేవన్న, ధనుంజయ్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, మహేష్, రాజు, శేఖర్, శ్రీనివాస్, స్వామి, పోచ్చన్న, ప్రకాశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పక్షులు కాపాడుకుందాం

బోథ్: పక్షులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పక్షి ప్రేమికుడు వెంకటేశ్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ డీఎఫ్ఓ రాజశేఖర్, డీఎస్పీ ఉమేందర్‌లను కలిసి బర్డ్ ఫీడర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పక్షులను రక్షించాలని వెంకటేష్ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. వెంట ఆయన కూతురు శ్రీహరిని ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

డ్రైవర్లకు శిక్షణ

ఆదిలాబాద్: ఆదిలాబాద్ డిపోకు వచ్చిన బీఎస్ 6 బస్సులు నడిపే విధానంపై మంగళవారం డ్రైవర్లకు స్థానిక అవగాహనతోపాటు శిక్షణ అందించారు. అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన డ్రైవర్స్ ట్రెనింగ్ ఇన్స్‌స్ట్రక్టర్ ఎస్.చంద్రారెడ్డి వారికి సెఫ్టీ డ్రైవింగ్‌పై ప్రాక్టికల్ ట్రెనింగ్ ఇచ్చారు. అంతకు ముందు డిపోలో బీఎస్ 6పై అవగాహన కల్పించారు. రీజినల్ మేనేజర్ జానీరెడ్డి, డిప్యూటీ ఆర్‌ఎం సురేశ్, డిపో మేనేజర్ కల్పన, ఎస్‌డీఐ విష్ణు, సెఫ్టీ వార్డెన్ ఎస్‌కే యూసుఫ్, డ్రైవర్లు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

నేరడిగొండ: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని రాజురా గ్రామంలో ఎంపీపీ తుల శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ జాదవ్ అనూష బాయి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, గులాబ్‌సింగ్, రమేశ్, సవేరాం, కాశీరాం, అజయ్, వినేష్, అనిల్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఖుర్షీద్‌నగర్‌లో మహిళల కోసం అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు అర్షాద్‌ఖాన్ మాట్లాడుతూ 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని కాలనీతో పాటు చుట్టు పక్కల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విగ్రహాల ఏర్పాటుకు చేయూత

బోథ్: పొచ్చర గ్రామంలో అంబేద్కర్, జ్యోతిబా పూలే, బాబూ జగ్జీవన్, కుమురంభీం విగ్రహాల ఏర్పాటుకు ఎంపీపీ తుల శ్రీనివాస్ రూ. 25 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని స్థానిక ఎంపీటీసీ అడ్లూరి రాజమ్మ మహేందర్ చేతులమీదుగా అందించారు. రాజు, వినీత్, ఆడెల్లు, పృథ్వీరాజ్, మనోజ్, రోహిత్, సతీశ్, విలాస్, మధు, లక్ష్మణ్, రాజేశ్వర్, సుధీర్ తదితరులు ఉన్నారు.

సంతాపసభ

తలమడుగు: మండల సహకార సంఘ డైరెక్టర్ శార్ద విట్టల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సంతాపసభ నిర్వహించారు. అనంతరం విట్టల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, సీఈవో శ్రీనివాస్, సుధాకర్, జాదవ్ మనిరామ్, శ్రీనివాస్‌రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ తనిఖీ

బోథ్: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రాక్టికల్స్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పకడ్బందీగా ప్రాక్టికల్స్‌ను నిర్వహించాలన్నారు. బృందం సభ్యులు మారుతి శర్మ, వెంకటేశవులు, స్వర్ణలత, రవికుమార్ ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

బోథ్: మండలంలోని సొనాలకు చెందిన నూతన దంపతులు అఖిల్-స్రవంతిలు తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 50 మంది వృద్ధులకు అన్నదానంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. ఇర్ల ఎర్రన్న, తుల సదానందం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

'దుష్ప్రచారం మానుకోవాలి'

ఎదులాపురం: బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తే స్థానిక బీజేపీ నేతలు అవి కేంద్రం నిధులతో చేపడుతున్నారని ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇటీవల జైనథ్ మండలంలో రూ.కోటి 50 లక్షలతో ఎమ్మెల్యే జోగు రామన్న రోడ్డు పనులు ప్రారంభించగా, బీజేపీ యాత్ర సందర్భంగా నేతలు తిరిగి పనులకు భూమిపూజ చేశారన్నారు. ఇందులోని అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కనీస విచక్షణ లేకుండా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇకనైనా ఇలాంటివి మానుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, గణేశ్ యాదవ్, సర్పంచ్ బాలాజీ, వెంకన్న, ఎంపీటీసీ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విప్లవకారుల చరిత్రను తెలుసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: నేటితరం యువత విప్లవకారుల చరిత్రను తెలుసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. మంగళవారం రెడ్‌బుక్ డేను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో సామూహిక పుస్తక పఠనం చేశారు. విప్లవకారుడు భగత్‌సింగ్ చరిత్రను తెలియజేస్తూ శివవర్మ రచించిన పుస్తకాన్ని చదివారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల్లో పాల్గొన్న విప్లవకారుల చరిత్రను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండి దత్తాత్రి, ఆశన్న, నాందేవ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేయాలి

తాంసి: మహర్ కులస్తులకు తహసీల్దార్‌ల నుంచి కుల ధ్రువీకరణపత్రాలు జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య డిమాండ్ చేశారు. భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో మంగళవారం మహర్ కులస్తులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో ద్వారా కాకుండా ప్రభుత్వం తహసీల్దార్ల నుంచి కుల ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి రామారావు, రాష్ట్ర నాయకులు భగత్‌మునేశ్వర్ విజయ్, జిల్లా అధ్యక్షుడు కాంబ్లే భీంరావు, ప్రధాన కార్యదర్శి మునేశ్వర్ సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి సృజన్ ఉన్నారు.

విమర్శలు మానుకోవాలి

ఆదిలాబాద్: నియోజకవర్గ ఎమ్మెల్యే జోగు రామన్న అనుచరులు తనపై విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజా సేవా భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి చేసిన అనుచిత, అవాస్తవ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జైనథ్ మండలంలోని తరోడ వంతెన దెబ్బతినడానికి ఎమ్మెల్యే జోగు రామన్న వైఫల్యమే కారణమని ధ్వజమెత్తారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒక దఫా మంత్రిగా పనిచేసిన ఆయనకు ముందుచూపులేకనే ఇవాళ ఈ దుస్థితి దాపురించిందన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడప సోనేరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగర్‌కర్ శంకర్, బీజేపీ నాయకులు కిష్టారెడ్డి, బోయర్ వెంకటేశ్, చిత్రు, రాజ్‌కుమార్, మారుతి, సంజీవ్, కిరణ్‌కుమార్, పూంద్రు రవికిరణ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

ఇచ్చోడ: మండల కేంద్రంలోని పురాతన మైసమ్మ గుడి వద్ద చేపట్టిన అక్రమ నిర్మాణ పనులను కూల్చివేయాలని పెద్దకాపు మల్లేశ్‌రెడ్డి, వార్డు సభ్యులు సిరిసిరిల్ల భూమయ్య, నారిభీముడులు డీఎల్‌పీవో ధర్మారాణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో మురుగుకాల్వలపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై ఆమె పంచాయతీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. గుడి వద్ద పనులను తొలగించాలన్నారు. ఇస్లాంపూర కాలనీకు వెళ్లేరోడ్డు వద్ద మురుగుకాల్వపై చేపట్టిన నిర్మాణ పనులను వారంలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రంజాన్‌పూరలో అక్రమ కట్టడాలను కూల్చివేయాలన్నారు. సర్పంచ్ చౌహాన్ సునీత, ఎంపీవో రమేశ్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.